


జీవితం ఇంత దుఃఖదాయకమని, శోకమయమని ఎవరూ వూహించర్రు. మన దేశంలోని గ్రామాలలోని నిరుపేద రైతుల దయనీయ జీవిత చిత్రాలు హృదయాలను కలచివేస్తాయి. దరిద్ర జీవితం దినదిన గండంగా, అగోచరనీయంగా ఉంటుందని చాలా మంది మేధావులకు, ప్రణాళికా రచయితలకు తెలియదు. పట్టణాల్లో పెరిగి, పుస్తకాల్లో అర్థశాస్త్ర రీతులను చదివే మన మహా మేధావులకు జోహార్లు!

నావాపురంలోనేకాదు, కిష్టయ్య వంటి రైతులెందరో భారత దేశంలోని అయిదున్నర లక్షల గ్రామాల్లో మనకు దర్శన మిస్తారు. నాలుగు ఎకరాల గడ్డి భూమి, ఎకరన్నర వరి పొలం ఉన్నది. ఉండడానికి చిన్న ఇల్లు. రెండు నాగళ్ళ ఎద్దులు, నాలుగయిదు ఆవులతో, భార్యా బిడ్డలకు తిండీ, బట్టా ఇవ్వగలిగిన స్థితిలో కిష్టయ్య ఉన్నాడు. ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళతో 'రామా, కృష్ణా' అంటూ జీవనం సాగించే ఆయన కాలం వేసిన ఉచ్చులో పడ్డాడు.

మానేర్ ప్రాజెక్టు క్రింద ఉన్న ఆ ఎకరన్నర పొలం ఆయన జీవనాధారం. సకాలంలో వర్షాలు పడితే ఈ దేశంలోని మామూలు రైతు చావకుండా ఉంటాడు. వర్షాభావం వల్ల ప్రాజెక్టు సరిగా నిండక పోయేది. ఎప్పుడో సెప్టెంబర్‌లో నిండితే, రికమండేషన్‌తో భూస్వాములు నీటిని విడిపించుకొనేవారు సెప్టెంబర్‌లోనే. కిష్టయ్య వంటి రైతులు ఆ సదుపాయాన్ని పొందే వారు కాదు. ఆ భూమిలో అసలు పంటలు పండడమే లేదు. ప్రాజెక్టు మొత్తం రాజకీయ నాయకుల చేతుల్లో పడి దాని లక్ష్యం నెరవేరకుండా పోయింది.

కిష్టయ్యకు కష్టాల పరంపర ప్రారంభ మయిందప్పుడే. వర్షాల్లేక, పశువులకు మేత లేక, పంటలులేక అవస్థ ప్రారంభ మయింది. వాళ్ళ మేనబావ శంకరయ్య తరణోపాయం చెప్పాడు.

భూ తనఖా బాంక్‌లో భూమిని కుదువబెట్టి బావిని త్రవ్వించడానికి, డీజెల్ ఇంజన్ కొనడానికి అప్పు తీసుకోమన్నాడు. ఈ కరువులో మంచి బావి సక్సెస్ అయితే జీవనాధారం అవుతుందని ఆశ పెట్టాడు. రెండు వందల రూపాయలు బాంక్ అధికారులకు లంచం పెట్టి మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ శాంక్షన్ చేయించుకున్నాడు. మొత్తం ఆరు వేలు శాంక్షన్ అయినవి. బావి త్రవ్వటం మొదలు పెట్టాడు. ఏడు గజాలు త్రవ్వాడో, లేదో పెద్ద రాయి పడింది. దానితో కిష్టయ్య గుండెలో కూడా రాయి పడింది. అంతటితో డబ్బు అయిపోయింది. భార్య లచ్చుమమ్మ మీది రెండు తులాల బంగారపు గొలుసు అమ్మి రాయి కొట్టించాడు. బావిని పది గజాల లోతు కొట్టించేసరికి కిష్టయ్యకు ఇంకో వేయి రూపాయల అప్పు అయింది. అదంతా బాంక్‌నుండి అప్పు పూర్తిగా వచ్చిన తర్వాత ఇస్తానన్నాడు.

ఆయిల్ ఇంజన్ ఆ బావిలో నున్న నీళ్ళను అర్ధ గంటలో తోడేసేది. ఆ గడ్డి భూమిని పొలంగా మార్చాలంటే ఇంకో రెండు వేల రూపాయలన్నా కావాలి. బాంక్ నుండి ఇక వచ్చేది ఏమీ లేదు. ఆయిల్ ఇంజన్ వచ్చేసింది.

కిష్టయ్య నావాపురంలోని షాహుకారు దగ్గరకు పోయి-"నన్నీ ఆపదనుంచి కాపాడు. పదివేలు గంగలో పోసినట్లయితయి. పంట పండినంక వడ్లన్నిటిని నీకే పోస్త. ఒక వేళ మానేర్ నిండెనా-ఈ యాడాది ఏం బాకి ఉండది'' అన్నాడు.

సేటు—"గిప్పు డెందుకు పెట్టుకున్నవు ఈ జంజాటం, ఇంట్ల ఎదిగిన పిల్లను పెట్టుకొని. నీ పెద్ద బిడ్డకు పెళ్ళి జెయ్యవా?'' అన్నాడు.

"ఏం జెయ్యాలె? పశువులకు గడ్డి లేదాయె. తిన డానికి తిండి లేదాయె. మనాల్లో ఎంద రుంట రంటవు?''

"మూడు వేల వంది.''

"మూడు వేలకు రెండే మంచినీళ్ళ బాయిల్ల నీళ్ళున్నయి.''

"మా నాయనమ్మ చెప్పేది, ఎనుకట రాగెటి బురుద తిన్నరట, కిష్టన్నా?''

"మల్ల గట్లనే అయేటట్లున్నది, సేఠ్! నే నొచ్చిన పని ఏం జేసినవు?''

"కిష్టన్నా! నీకు తెల్వని సంగతేమున్నది? నా పైసలన్ని ఆసాముల మీదనే ఉన్నయి. గన్ని పైసలు నాకాడ ఎల్తయా?''

"ఎన్నడన్న అప్పు చేసినోన్నేనా? నా కింక బిడ్డ పెండ్లి కున్నది. ఎట్లయితదో? దేవు డే మనుకుంటున్నడో?''

"ఎట్లయే దుంటే గట్లయితది. వారం రోజుల మొహ్లత్ ఇయ్యి. పైసలు నీవడిగినయి తప్పకుండ ఇస్త.''

"రేపు పొద్దుగూకె వరకు గావాలె. ఒడ్డేల్లకు బయానా ఇయ్యాలె. లేకుంటె నెల రోజుల్దాక దొరుకరు. తర్వాత అచ్చు కట్టినా లాభం లేదు. ఇత్తు చేతికి రాదు.''

"మంచిది—రేపు రా పో.''

"మొదటిసారిగా ఈ పూట్నో నీ దగ్గర అప్పు చేసిన, సేఠ్.''

"అయితే ఏముంది? వడ్లు మాత్రము తప్పకుండ నాకు కల్లంలనే కొల్వాలె.''

"ఎవలకన్నా డోకా జేసినట్లు ఇన్నవా?'' అని కిష్టయ్య తేలికయిన హృదయంతో వెళ్ళిపోయాడు.

తెల్లారింది. కాగితము వ్రాసి రెండు వేలు తీసుకొన్నాడు. మూడు ఎకరాల గడ్డి భూమిని పొలం చేశాడు. దానికి తెల్లహంస నారు పోసి, డీజెల్ ఇంజన్‌ను చూడడానికి నారాయణ అనే మెకానిక్‌ను పెట్టుకొన్నాడు. నారాయణ ఆ ఊళ్ళోనేకాక నాలుగయిదు గ్రామాల్లో పేరుమోసిన మెకానిక్కు.

అందరూ కిష్టయ్యను అదృష్టవంతు డన్నారు.

కాని, అదృష్టం ఎంతో కాలం నిలవలేదు. ఆయిల్ ఇంజన్ పంపుసెట్టు నడువనని మొరాయించింది. నారాయణ దానికి బేరింగులు వేయాలన్నాడు నాలుగుసార్లు ఆయన చుట్టూ తిప్పుకొన్నాక వచ్చి. బేరింగ్‌లు వేసినాక స్టార్ట్ కాలేదు. తర్వాత నాజిల్, ఎలమెంట్ వేయాలన్నాడు. క్రాంక్ పాలిష్ చేయాలన్నాడు. ఇవన్నీ తెలియని కిష్టయ్య సరేనన్నాడు. రెండు వందల ఏబది రూపాయలు రోజంతా తిరిగి ఎక్కడో అప్పు తెచ్చాడు. అవి నారాయణ చేతిలో పోశాడు. నారాయణ సంతోషంగా సిద్దిపేటకు పోయి పని పూర్తి చేసుకొని వచ్చాడు. ఇదంతా అయ్యే సరికి రెండు రోజు లయింది. దానితో పొలం బీటలు పారింది. అయినా, ఇంజను నడిచింది. నారాయణకు జేబు నిండింది.

రాత్రింబవళ్ళు ఇంజన్ నడిపించారు. కాని, బావిలో నీరు వూరొద్దా? మూడు నెలల దాకా వరిచేను బాగానే వచ్చింది. కలుపులు తీసి, ఎరువులు చల్లి, క్రిమినాశక మందులు వాడాడు. కో-ఆపరేటివ్ యూనియన్ బాంక్‌లో షార్ట్ టెర్మ్ లోన్ తీసుకొన్నాడు ఎరువుల గురించి. ఇదేవిధంగా ఉంటే ఆయన కష్టాలు కడతేరునేమో?

ఇంతలోనే మార్కెట్‌నుండి డీజెల్ మాయమయింది. బ్లాక్‌లోకూడా పరిచయాలు, క్యూలు. ఎంతో కష్టపడి డీజెల్ బారెల్ తెచ్చే సరికి, అదీ బ్లాక్‌లో—పదిహేను రోజులయింది. పొలం ఎండిపోయింది. కన్నీరు కార్చాడు. ఇంకో నెల రోజులయితే మొత్తం పంట చేతికి వచ్చేది.

కిష్టయ్య భార్య అచ్చమమ్మ—"దేవునికి మన మేమి పాపం జేసినమో? నోటి కొచ్చిన బుక్క నెత్త గొట్టిండు" అంది.

కిష్టయ్య దానికి—"సన్యాసిగాన్ని నేను. బూడిద గాకుంటే ఏముంటదే నాదగ్గర" అన్నాడు.

"ఏమన్నగాని, నిండ మున్గినోళ్ళకు చలేడుంటది? తుట్టిలో భాగోతం. ఆయింత నెల రోజులు పారిచ్చి చూడుండ్రి."

"అదే పని జేస్త. ఈసారి వడ్లొస్తే మన సరళకు పెండ్లి చేద్దామనుకున్న. మన పెద్దోడేమో పదో తరగతి చదువుతున్నాడు. వచ్చే యాడాది సిద్దిపేటకు అదేందో సదువుటానికి పంపాలె."

"మంచిది—అన్నం దినే యాల్లయింది."

"ఏం కూర చేసినవు?"

"కరువుల ఏం కూర చెయ్యాలె? గంజి పోసుకోని, చింతకాయ తొక్కును అంచుకేసుకొని తిను."

"ఏదో ఇంత కాలవెట్టు."

రుసరుసలాడుతూ భోజనము కావించాడు కిష్టయ్య. కష్టపడి నెల రోజులు నీళ్ళు పెట్టాడు. సగం పంట పండింది. మానేర్ నిండలేదు. ఆ ఎకరన్నరమీద అసలే ఆశ లేదు. ఆ పంటను షాహుకారు కల్లంలోనే తీసుకొన్నాడు. కిష్టయ్య బ్రతిమిలాడాడు కొన్ని విడిచి పెట్టమని, వేరే అప్పు లున్నవని, ఇంట్లోకి తిండిగింజలుంచమని. కాని, చెవిటి వాని ముందర శంఖ మూదినట్లయింది. వ్యర్థ ప్రయాస అయింది. షాహుకారు ససేమిరా ఒప్పుకోలేదు.

ఇంటికి వచ్చినాక భార్యతో అన్నాడు:

"సర్కారోల్ల బాకీలు గట్టే మొహ్లత్ దగ్గర కొచ్చింది. నాకు నిద్ర వస్తలేదు."

"దేవుణ్ని నమ్ముదాం. ఎట్ల గానుంటె గట్లయితది" అంది అతని భార్య.

తర్వాత భూతనఖా బాంక్ వాళ్ళు మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ కట్టమని వచ్చారు. కిష్టయ్య బ్రతిమాలుకొని నెల రోజుల గడువు తీసుకున్నాడు.

వారం రోజుల తర్వాత కిష్టయ్య బావమరిది రంగన్న వచ్చాడు. వచ్చి రావడంతోనే వాళ్ళ అక్కతో—"మన సరోజకు మంచిసంబంధం చూశా" నన్నాడు. దానికి కిష్టయ్య—"నాదగ్గర ఒక్క పైస లేదు. ఇంట్లకు బట్టలు ద్యాక యాడాది దాటింది. పిల్ల పెండ్లేడ జేస్త" అన్నాడు.

"ఏంది, బావా! పోయేటప్పు దేమన్న దీసకపోయే దుందా? నే నిస్తలే కొన్ని రూపాయలు. నీ పెద్ద కొడుక్కు కట్నంల వట్టుకుంట."

"మా ఇంట్లనయితే ఇత్తులేల్లేవోయ్!"



"నే నింత జాప్యం జేస్త."

లచ్చుమమ్మ కలుగ జేసుకొని "తమ్మీ! అంత నీదే భారమురా! నే నీ ఇంట్ల అడుగు బెట్టి ఇరువయ్యేం డ్లయింది. కాని, ఇంత కష్టమెన్నడు గాలేదు. నీకు జెప్పుకోకుంటె ఎవ్వరికి జెప్పుకోవాలె" అని కంట తడి పెట్టింది.

"అందుకె గాదె. నే నింత దూర మొచ్చిన." రంగన్న వూరడించాడు. రంగన్న ఒప్పించి, పిల్లవానికి పది వేలిస్తానని పిల్లను చూడ్డానికి ఒప్పించాడు. పిల్లను చూచి వరుడు నచ్చిం దన్నాడు. నాలుగు వేలు రంగన్న వరకట్నం క్రింద మొదలే వరుడి తండ్రికి ఇచ్చారు. పెళ్ళిని నెల రోజుల్లోపలే కుదుర్చుకున్నారు. ఇంకా ఆరు వేలు ఎట్లా ఇయ్యాలో అర్థం కాలేదు. ఎద్దులను, ఆవులను, గేదెలను అమ్మి ఇంకో నాలుగు వేలు రొక్కం చేసుకున్నాడు. పెళ్ళినాడు మూడు వేలు పెళ్ళి వారికి ఇచ్చాడు. వేయి రూపాయలు ఖర్చయింది. చేతిలో కానీకూడా మిగల్లేదు. మిగిలిన డబ్బు తరవాత ఇస్తానని బతిమాలుకున్నాడు. పెద్ద మనుషుల పూచీ మీద పెళ్ళి జరిగింది.

పెళ్ళి అయిపోయేసరికి ఎటు చూచినా అప్పుల్లో మునిగిపోయాడు. అక్కడ ఇక్కడ పదిహేను వందలు, బాంక్‌లో ఆరు వేలు, అల్లునికి మూడు వేలు, బావమరిదికి నాలుగు వేలు, షార్ట్ టెర్మ్ లోను— ఇంకా ఎద్దులన్నీ అమ్మాడు. మళ్ళీ వ్యవసాయం చేయాలంటే ఎద్దులను కొనాలి.

పెళ్ళయిన నాలుగు రోజుల తరవాత అల్లుడు, బిడ్డ వచ్చి ఇంట్లో ఉన్నారు. ఇన్ని కష్టాల్లోను అది ఆనందకరమైన సంఘటన ఆ గృహంలో. కాని, అది బుద్బుదప్రాయ మయింది. అప్పుడే జీప్ వేసుకుని బాంక్ సూపర్‌వైజర్ వచ్చాడు. ఆయనకు ఎంత ఎక్కువ వసూలు చేస్తే అంత పేరు. కాష్ అవార్డు వస్తుంది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రైతుల వద్ద అప్పులు వసూలు చేయడం లేదని అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటిం చాడు ఆదే రోజున. పత్రికల్లో ప్రముఖంగా ప్రచురించి ముఖ్యమంత్రిని రైతుజనోద్ధారకుడని పొగిడారు.

సూపర్‌వైజర్ ఇంటికి రాగానే కిష్టయ్యకు కన్నీళ్ళు వచ్చాయి. చాటుగా తీసుకు పోయి కాళ్ళమీద పడ్డాడు.

ఆయనతో "నా చేతుల్లో ఏమీలేదు. నీ వస్తువు లను అటాచ్ చేయడానికి వచ్చాను. మీ ఇంజన్ అన్నా, మీ ఇంటి దర్వాజా అన్నా తీసుకుపోతాను" అని అన్నాడు. కిష్టయ్య ఎంతో బతిమాలుకున్నాడు. ఇదంతా ఆయన పెళ్ళయిన కూతురు చూసింది. తండ్రిని పిలిచి తన చెవుల రింగులను, ఒంటి పేట గొలుసు ఒక తులమది ఇచ్చింది. తండ్రి వచ్చని పందిట్లో ఇట్లా అవుతుందని అనుకోలేదు. బిడ్డకు ఇంకాపసుపయినా ఆరలేదు. అప్పులోళ్లు వస్తారనుకో లేదు. నా కోసం మీ రిన్ని కష్టాలు పడితే, నే నీ మాత్రం చేయెద్దా అని బంగారు నగలు నేరుగా సూపర్‌వైజర్‌కు ఇచ్చింది సరోజ. సూపర్‌వైజర్ తిరిగి అన్నాడ.—మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఇంత కష్టంగా కడితే, ఇంకా తొమ్మిది ఇన్‌స్టాల్‌మెంట్లు ఎట్లాగా అని.

అల్లునికి సరళ నగ లిచ్చిందని తెలిసి పెద్ద అల్లరి చేశాడు. ఆమెను తీసుకు వెళ్ళలేదు. పుట్టింటి లోనే విడిచాడు. ఒక నెల రోజుల తరవాత షార్ట్ టెర్మ్ లోన్ ఇచ్చిన కో-ఆపరేటివ్ బాంక్ వాళ్ళు వచ్చారు. ఆయన దగ్గర ఇవ్వడానికి ఏం లేదు. ఆయన ఇంట్లో బిందెలు, ఇంటి పెద్ద దర్వాజా తలుపులతో సహా ఎద్దుల బండిని తీసు కెళ్ళారు.

ఇప్పుడు ఆయన తిరిగి వ్యవసాయం చేసుకుందా మనుకుంటే ఎద్దులు లేవు. అందుకే తన బావి మీదికి పొలంలో వ్యవసాయం చేయడం కోసం ఒక రైతును పొత్తు కుదుర్చుకున్నాడు. నాట్లూ అవీ ఎలాగో అయినవనిపించాడు.

కొడుకు పదవ తరగతి ఫెయిలయ్యాడు. ఇంట్లోనే ఉంటున్నాడు. మళ్ళీ పరీక్షలకు డబ్బులు లేక, ఏం చేయాలో తోచక తండ్రిని అడిగాడు. తండ్రికి చిరాకు ఎక్కువయింది. సరోజను అత్తవారు తీసు

రెండు దశాబ్దాలకు పైగా తన అమృత లేఖినితో
తెలుగు పాఠకులను ఉర్రూతలూగిస్తున్న ప్రఖ్యాత రచయిత్రి



ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి
హైందవి
14·5·81 విడుదల!

వెల రూ. 15 లు. విడుదలకు ముందే ఆర్డరిస్తే రూ. 14 లకే—
రూ. 10 లు M.O చేయండి. మిగతా రూ. 4 లకు V.P పోస్టులో పంపుతాము.

నవజ్యోతి పబ్లికేషన్స్ ఏలూరురోడ్ • విజయవాడ 2
ఫోన్ 74005

కళ్ళు లేదు. కొడుకును చదివించే శక్తి లేదు. ఇక లాభం లేదనుకుని ఇల్లు అమ్మదలచాడు.

షావుకారు కొన్నాడు. చిల్లర బాకీలు, అల్లుడికి మూడు వేలు ముట్టచెప్పాడు. కాని అల్లుడు ప్రసన్నం కాలేదు. ఇచ్చిన బంగారాన్ని ఇవ్వమన్నాడు. అంతదాకా సరోజ మీ ఇంట్లోనే అన్నాడు. కిష్టయ్య పొలం దగ్గరే గుడిసె వేసుకున్నాడు.

ఒకనాడు కొడుకు మాయమయ్యాడు. ఎదిగిన కొడుకు వ్యవసాయ మన్నా చేస్తాడేమోనని ఆశ పడ్డారు. సెకండ్ వాయిదాను భూమిసభా బాంక్‌లో కట్టే సమయం వచ్చింది. పంటలు పండకపోవడం వల్లను, అదృష్టం కలిసి రాకపోవడం వల్లను భూమిని ప్రాజెక్టు క్రింద ఎకరాన్నరను పుట్నాలు అమ్మినట్లు అమ్మాడు. ఆ డబ్బుతో బంగారం కొని సరోజను అత్తవారింటికి పంపాడు. ఇంకా అల్లుడికి సారె, కట్నాలు పెట్టలేదనే కోపం ఉండనే ఉంది. కాని, కిష్టయ్య జీవితంలో మంచి పని చేశాడంటే, అది సరోజను భర్త దగ్గరకు పంపడమే. రెండవ వాయిదా కట్టాడు బాంకుకు. ఏదో విధంగా నెట్టుకొచ్చే ఇదే సమయంలో రెండో బిడ్డ పెళ్ళి కెదిగింది. ఆయనకు మిగిలింది పూరంతా అప్పులు. రాత్రంతా నిద్రలేకపోవడం వలన దగ్గు.

ఈ మధ్యలోనే పోలీసుల వద్ద నుండి కబురొచ్చింది—గుర్తు తెలియని నల్గురు వ్యక్తులు పోలీసులతో తుపాకులతో పోట్లాడి మరణించారని, వాళ్ళలో మీ కొడుకు ఉన్నా డంటున్నారు రమ్మని. పై ప్రాణం పైననే లేచిపోయింది కిష్టయ్యకు. తను చూచి, గుర్తించి తన కొడుకు శవాన్ని తీసుకొచ్చాడు. గోరుచుట్టుపై రోకటి పోటులా ఉంది కిష్టయ్య సంగతి. లచ్చునమ్మ ఒక్కటే ఏడుపు. విధి ఎందు కింతగా వక్రించిందో వాళ్ళ కనూహ్య మయింది. లచ్చునమ్మ ఎందరో దేవుళ్ళకు మొక్కింది, కష్టాల్లోంచి ఇకనైనా కడతేర్చమని.

ఈ మధ్యలోనే ఎన్నిక లొచ్చాయి. పేదవాళ్ళ నుద్ధరిస్తామని ఒక పార్టీ అధికారంలోకి వచ్చింది. కిష్టయ్య ఇప్పుడు ఆరోగ్యంగా లేడు. రాత్రి అంతా నిద్రపోడు. చుట్ట వెలిగిస్తాడు. మళ్ళీ ఒక వాయిదా బాంక్‌లో కట్టాల్సిన సమయం వచ్చింది. ఆయనకి ఇప్పుడు ఇల్లు లేదు. ఎదిగిన కూతురున్నది. నాగలికి ఎద్దులు లేవు. గవర్నమెంటు అప్పు ఉన్నది. పరపతి లేదు. ఆరోగ్యం లేదు. గౌరవం లేదు. ఎదిగిన కొడుకు లేడు. తను ఎవరినీ సుఖపెట్ట లేడు. జీవితం వృథా అనుకున్నాడు. ఒక రాత్రి బావి ఒడ్డున ఉన్న తుమ్మ చెట్టుకు ఉరిపోసుకొని చచ్చాడు.

జీవితాన్ని ఇంత దారుణంగా ముగించుకొన్నాడు ఓడిపోయి. ఆయన భార్య ఏం చేస్తుంది? ఈ లోకంలో—ఈ అనంత పథ గమ్యంలో ఎటు పయనించాలో తెలియలేదు. భర్త క్రియలకు కూడా డబ్బు దొరకలేదు. అల్లుడు, బిడ్డ వచ్చి ఓదార్చారు. బిడ్డ అల్లుని చాటుగా కొంత డబ్బు ఇచ్చింది. దానితో ఏదో అయిందనిపించారు. లచ్చుమమ్మ తమ్ముడు అక్కను తన ఇంటికి తీసుకుపోదామని వచ్చాడు. కాని మగడు ఉరి పెట్టుకుని చచ్చాడనే అపవాదు భరించ లేదు. కొడుకయితే పోరాడుతూ మరణం పొందాడు. ఎక్కడి చుట్టా లక్కడ పోయాక, కిష్టయ్య చచ్చిన పదిహేను రోజులకు ఒక రోజు తెల్లారేసరికి నామా పురమంతా గుప్పు మంది. గుడిసెలో లచ్చుమమ్మ, ఆమె బిడ్డ, కొడుకు ముగ్గురు చచ్చి పడి ఉన్నారు. పూరంతా గుడిసె చుట్టూ చేరింది. వాళ్ళ శరీరాలు నీలంగా మారి ఉన్నవి. అందరూ అనుకున్నారు—ఈ కష్టాల నుండి విముక్తి కోసం విషం తీసుకున్నారని. వాళ్ళందరినీ శవాల రూపంలో చూచిన వారెవరి కయినా మనస్సు ద్రవించిపోతుంది. ఆ కుటుంబం సమూలంగా నాశనమయింది. ఒక్క సరోజ మాత్రం వాళ్ళ కష్టాలకు ప్రతినిధిగా మిగిలే ఉంది.

తరవాత రిపోర్టులు, సానుభూతులు మామూలే. వాళ్ళిట్లా కావడానికి ఎవరు కారణం? సమాజమా? ప్రభుత్వమా?

మున్షీ ప్రేమ్‌చంద్ తన గోదాన్‌లో ఉత్తర భారత రైతును గూర్చి అరవై సంవత్సరాల క్రితం వ్రాశాడు. ఈ రోజుకు అదే స్థితి—భారత దేశపు గ్రామాల్లో రైతు స్థితి చెక్కు చెదరకుండా, అతి హృదయ విదారకంగా ఉంది.


''ఈ దేశంలో పేద రైతు ఒక పురుగు లాగ చూడబడుతున్నాడు. పురుగునన్నా చంపడానికి క్రిమి సంహారక మందులు వాడతారు. కాని, పేద రైతుకు అది కూడా అవసరం లేదు. వాళ్ళమ్ముకొనే ధాన్యానికి ధర ఉండదు. పట్టణాలలో కొనుగోలుదారులకు ధర ఎక్కువ. నడుమ వ్యాపారస్థులకోసమే ఈ వ్యాసంగము, ఈ వ్యవసాయము'' అని తన పరిశోధనా వ్యాసంలో ముగించాడు హర్షవర్ధన్. *


## 'కాశ్మీర్ స్నో' ద్వారా ఉచిత బహుమతులు పొందండి

ఎల్లప్పుడూ మీ ముఖ సౌందర్యానికి క్రొత్త అందాన్ని తెచ్చే కాశ్మీరు స్నో ఇప్పుడు మీకు అదృష్టాన్నికూడా అందిస్తోంది.

ఎంట్రీ రుసుములేదు

మరేమీ లేదు. బొమ్మలో చూపిన విధంగా కాశ్మీరు స్నో కార్టన్ అట్టను కత్తిరించండి. లోపలగల ఖాళీ స్థలంలో మీ పేరు, చిరునామా వ్రాసి ఈ క్రింది అడ్రస్సుకు పంపండి.



KASHMIR SNOW
LUCKY DIP
POST BOX No. 2622
MADRAS-600 032.



లక్కీడిప్‌లో పాల్గొన్న మీ ఎంట్రీలు న్యాయబద్ధమైన కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఎంపిక చేయబడతాయి. కమిటీ సభ్యుల నిర్ణయమే తుది నిర్ణయమై ఉంటుంది ఈ బహుమతులు ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్రములనందు మాత్రమే.


మీ ఎంట్రీలను 10-6-81 లోపు మాకు పంపించండి. 15-5-81 లోపు అందిన ఎంట్రీలకు గెలుపొందడానికి రెండు అవకాశాలు ఉన్నాయి.

### మీరు గెలుచుకోబోయే బహుమతులు

మొదటి బహుమతి—మర్ఫీ టు-ఇన్-వన్ (రేడియో కాసెట్ రికార్డర్)
రెండవ బహుమతి—సుమీత్ మిక్సి
మూడవ బహుమతి—ర్యాలీస్ డీలక్స్ టేబుల్ ఫ్యాన్
నాల్గవ బహుమతి—6 లీటర్ల ప్రెస్టేజ్ ప్రెషర్ కుక్కర్
ఐదవ బహుమతి—ఇమిటేషన్ నగల సెట్
ఆరవ బహుమతి—స్టెయిన్‌లెస్ స్టీలు టిఫిన్ క్యారియర్
ఇవిగాక 21 కన్సొలేషన్ బహుమతులు ఉన్నాయి.

'కాశ్మీర్ స్నో' ఈరోజే కొనండి.

రెండు డ్రాలు – 15-5-81 & 15-6-81



త్వరపడండి! ఈరోజే మీ ఎంట్రీలను మాకు పంపండి.